క్లుప్తంగా

ఉచిత ఓపీని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని అపోలో రీచ్ ఆస్పత్రిలో ఈ నెల 31 వరకు అందించనున్న ఉచిత ఓపీని సద్వినియోగం చేసుకోవాలని ఆ ఆస్పత్రి యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఆర్థోపెడిక్ విభాగాలలో ఉచిత ఓపి సేవలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఆయా వ్యాధులకు సంబంధించిన రోగులు ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహించే ఉచిత వైద్య సేవలు పొందాలని కోరారు.

ఫొటోగ్రాఫర్ శ్రీనివాస్‌కు అవార్డు


అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్

మాడుగులపల్లి : మండలంలోని కుక్కడం గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ బొంగర్ల శ్రీనివాస్‌కు ఉత్తమ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతీలో ఆదివారం గద్దర్ కూతరు వెన్నెలక్క, కృష్ణారావు, డాక్టర్ శ్రీనివాస్‌రాజులు తనకు అవార్డు అందజేసినట్లు తెలిపారు. 25ఏళ్లకు పైగా తాను ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తూ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానని తెలిపారు.

పాఠశాలలకు వంట సామగ్రి పంపిణీ


వంట సామగ్రి అందజేస్తున్న ఎంఈఓ వరలక్ష్మి

అడవిదేవులపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండేందుకు ప్రభుత్వ పాఠశాలకు మంజూరైన వంట సామగ్రిని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ వరలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాగునాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన


పనులను పరిశీలించి మాట్లాడుతున్న ఎంపీడీఓ రమేష్

అడవిదేవులపల్లి : మండలంలోని చాంప్లాతండా, గోన్యాతండాల్లో మంగళవారం ఎంపీడీఓ రమేష్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీల వసతుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న వివిధ రకాల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ ఉపాధి హామీ పనులకు ప్రస్తుతం 1200 నుంచి 3వేల మందికి పైగా పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట ఏపీఓ సూరానాయక్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులున్నారు.

సహకార, అర్బన్ బ్యాంకులపై అవగాహన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా సహకార అధికారి పత్యానాయక్

మిర్యాలగూడ : అంతర్జాతీయ సహకార సంవత్సరం-2025 సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ సంఘమిత్ర కో ఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్ పట్టణంలోని బ్రాంచ్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి పత్యానాయక్ పాల్గొని సహకార బ్యాంకులపై డిపాజిట్‌దారులకు, వాటాదారులకు అవగాహన కల్పించారు. సహకార బ్యాంకులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగం రామకృష్ణ, సన్నిదానం చక్రపాణి, మహ్మద్ షరీఫ్, పున్నా ఛండీకేశ్వర్, బిక్షం, బండ భిక్షంరెడ్డి, వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, లక్ష్మీనర్సు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, కలీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చెల్లిస్తే.. రాయితీ!

- ఆస్తి పన్ను చెల్లింపుపై ఐదుశాతం సబ్సిడీ
- విస్తృతంగా ప్రచారం చేస్తున్న అధికారులు
- ఇప్పటి వరకు రూ.29లక్షలు వసూలు
- ఈనెలాఖరు వరకు గడువు

హాలియా : మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూలుకు యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించే వారికి ప్రభుత్వం తాజాగా ఐదు శాతం రాయితీ ప్రకటించింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి నెలాఖరు వరకు పన్ను బకాయిలు చెల్లించిన యజమానులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను ఈనెలాఖరు వరకు చెల్లించి రాయితీ ప్రయోజనాన్ని పొందవచ్చు. ప్రభుత్వ నిర్ణయంతో క్రమంగా ఆస్తిపన్ను చెల్లించే యజమానులకు ప్రయోజనం చేకూరనుంది. దీంతో ఎక్కువ మంది ముందస్తుగానే పన్ను చెల్లించి ఐదుశాతం రాయితీ పొందడానికి మొగ్గు చూపుతున్నారు. దీనిపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి తద్వారా ఏప్రిల్ మాసంలోనే ఎక్కువ శాతం ఆస్తి పన్ను వసూలు చేసుకోవాలని హాలియా మున్సిపల్ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని ద్వారా ఆస్తి పన్ను బకాయిలు తగ్గించుకోవడానికి ఉపకరిస్తుందని మున్సిపల్ అధికారులు భావిస్తున్నారు. హాలియా మున్సిపాలిటీలో 5,665 భవనాలు ఉన్నాయి. రికార్డు ప్రకారం ఇక్కడ ఏడాదికి ఆస్తి పన్ను డిమాండ్ రూ.2.05కోట్లు ఉంది. ఈ ముందస్తు ఆస్తిపన్ను రాయితీలో భాగంగా హాలియా మున్సిపాలిటీ అధికార యంత్రాంగం ఎలాంటి టార్గెట్ లేకుండా సాధ్యమైనంత ఎక్కువ పన్ను వసూలు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నారు.


హాలియా పట్టణ వ్యూ

మూడు ప్రత్యేక బృందాల ఏర్పాటు

హాలియా మున్సిపాలిటీ పట్టణంలో ఆస్తి పన్ను వసూళ్ల కోసం మూడు ప్రత్యేక బృందాలను నియమించారు. ఒక్కో బృందంలో ముగ్గురు ఉద్యోగులను కేటాయించారు. ఈ మేరకు ఆయా బృందాలు ఉదయం, సాయంత్రం వేళల్లో వార్డుల్లో విస్తృతంగా తిరుగుతూ పన్ను వసూలు చేస్తున్నారు. గడిచిన 11రోజుల్లో 968మంది నుంచి రూ. 29లక్షలు వసూలు చేసి రాష్ట్రంలోనే ఆస్తిపన్ను వసూళ్లలో ఆరో స్థానంలో నిలిచారు.

ఇదీ ప్రయోజనం..

మున్సిపల్ ఖజానా నింపేందుకు, పట్టణ ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం ఈ రాయితీని అమలులోకి తెచ్చినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీలో ఐదు శాతం రాయితీని అమలు పరుస్తుండడంతో ప్రజలందరికీ ప్రయోజనం చేకూరనుంది. ఆస్తి పన్ను చెల్లించాలని ఒత్తిడి చేయకున్నా సకాలంలో 25నుంచి 30శాతం వరకు భవనాల యజమానులు పన్ను చెల్లిస్తున్నారు. ఈ తరహా చెల్లింపుదారులు రాయితీని వినియోగించుకుని పన్నును ముందస్తుగా చెల్లించే అవకాశం ఉంది. దీంతో మున్సిపాలిటీ ఖజానాకు భారీగా ఆదాయం లభించే అవకాశం ఉంది. యజమానులు ఈనెలాఖరులోగా బకాయిలు చెల్లిస్తే ఐదు శాతం రాయితీ కింద లబ్ధిపొందే చేకూరనుంది.

సద్వినియోగం చేసుకోవాలి


ముందస్తు ఆస్తిపన్ను చెల్లింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఐదు శాతం రాయితీని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. రాయితీ గడువు ఈ నెలాఖరు వరకు మాత్రమే ఉంది. పన్ను వసూలుకు కోసం ఇప్పటికే మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి.

– రామదుర్గారెడ్డి, మున్సిపల్ కమిషనర్, హాలియా

నాణ్యమైన భోజనం అందించాలి


దేవరకొండ : మైనార్టీ పాఠశాలలో భోజనం పరిశీలిస్తున్న కమిషన్ చైర్మన్


కొండమల్లేపల్లి : ఎస్సీ గురుకులంలో వంట గదిని పరిశీలిస్తున్న కమిషన్ చైర్మన్

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి
- దేవరకొండ, కొండమల్లేపల్లిలో తనిఖీలు

దేవరకొండ, కొండమల్లేపల్లి : ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ, కొండమల్లేపల్లి పరిధిలోని వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలు, ప్రాంతీయ ఆస్పత్రి, రేషన్ దుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలను కమిషన్ సభ్యులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాంతీయ ఆస్పత్రిలో జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలు తీరును పరిశీలించారు. రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీపై ఆరా తీశారు. కొండమల్లేపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులతో ముఖాముఖి మాట్లాడి పౌష్టికాహారం అందిస్తున్న తీరుపై ఆరా తీశారు. వసతి గృహాలు, గురుకులాల్లో వంట గదులను, డైనింగ్ హాల్స్‌ను, సరుకులను తనిఖీ చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని అందరూ మెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి రికార్డులను నిర్వహించాలని ఒకవేళ వారు పౌష్టికాహార లోపంతో బాధపడితే కమిషన్ ద్వారా ప్రభుత్వానికి సిఫారసు చేసి సరైన భోజనం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట కమిషన్ సభ్యులు శారద, భారతి, జ్యోతి, ఆర్డీఓ రమణారెడ్డి, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, సివిల్ సప్లయీస్ డీఎం హరీష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీఈఓ భిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్, బీసీ సంక్షేమ అధికారి ఖాజా నజీమ్ అలీ, తహసీల్దార్ అన్వర్, ఎంపీడీఓ బాలరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం


వేములపల్లి : చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న సీడీపీఓ చంద్రకళ


అడవిదేవులపల్లి : మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి

వేములపల్లి : సమతుల్య ఆహారం తీసుకోవడంతో ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ చంద్రకళ అన్నారు. పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషకాహారం, బాలల హక్కులు, బాల్య వివాహాలపై కిశోర బాలికలకు, గర్భిణులకు, బాలింతలకు ఆమె అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, పప్పులు, పాలు, గుడ్లు, ఆకుకూరలు, మునగకాయలు, పల్లీలు, బెల్లం, నువ్వులు, ఎండు ఖర్జూర మొదలైన ఆహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, హెల్త్ సూపర్‌వైజర్ శాంతా, ఏపీఎం నిజామొద్దిన్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ పరిమి రజిని, నాగమణి, హైల్త్ సిబ్బంది శైలజ, కవిత, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని బాల్నేపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగరాజు, అంగన్‌వాడీ టీచర్లు కుమారీ, లలిత తదితరులున్నారు.


మిర్యాలగూడ టౌన్: మాట్లాడుతున్న ఎంపీడీఓ శేషగిరి శర్మ

పోషకాహారాన్ని వినిమోగించుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ఎంపీడీఓ శేషగిరి శర్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అన్నారం సెక్టార్ పరిధిలోని టిక్యాతండా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అతి తీవ్ర లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి పౌష్టికాహారాన్ని అందించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచరు కమల, కవిత, ఝాన్సీ, లక్ష్మి, సునిత, తాహేరా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

హాలియా : పట్టణంలోని మంగళవారం అనుముల మండల కమ్మ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీ చైర్మన్ సీడీ రవికుమార్, కమ్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మువ్వా అరుణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం కమ్మ సంఘం అనుముల మండల అధ్యక్షుడిగా రావిళ్ల చెన్నయ్య, కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, కోశాధికారిగా నారాయణరావు, పట్టణ అధ్యక్షుడిగా కోటా శ్రీనివాసరావు, కార్యదర్శిగా కోటపాటి మధు బాబుతో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. పేలపూడి బాలకృష్ణ సభాధ్యక్షత న నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు చేకూరి హనుమంతరావు, బండార్ ప్రసాద్, కోడే సతీష్ కుమార్, జానకిరామయ్య, తిరుపతమ్మ, వెంకటరమణ చౌదరి, శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, రాంబాబు, మోహన్‌రావు, చిన వీరయ్య, రామకృష్ణ, రామ అవతారం పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

నల్లగొండ టూటౌన్ : ఇంటితోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరం అవుతాయని బీజేపీ సీనియర్ నేత గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 19వ వార్డు సంజయ్‌గాంధీనగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. అదేవిధంగా భక్తాంజనేయ స్వామి ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పరిశీలించారు. అనంతరం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వమే అన్నారు. కార్యక్రమంలో బీపంగి జగ్జీవన్, మిర్యాల వెంకటేశం, పగిడి మహేష్, రవికుమార్, నారగోని వెంకన్న, చంటి, వివేక్, రమాదేవి పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్


ఎస్సీ బాలికల హాస్టల్(ఏ)లో పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న సబ్ కలెక్టర్

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని మంచి ఉన్నత స్థానాలకు ఎదగాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఖమ్మం రోడ్డులోని ఎస్సీ బాలికల హాస్టల్(ఏ)లో సబ్ కలెక్టర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి హాస్టల్ విద్యార్థులందరికీ పంపిణీ చేసిన తరువాత ప్రతి ఒక్కరికి పరుపులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఏమైన అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. తన పుట్టిన రోజు వేడుకలను హాస్టల్ విద్యార్థుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివితనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. అదే విధంగా సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను హాస్టల్ విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ, దామరచర్ల, మాడుగులపల్లి మండల తహసిల్దార్లు హరిబాబు, జవహర్, సురేష్‌కుమార్, హాస్టల్ వార్డెన్ కీత సావిత్రితో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్


త్రిపురారం : సమావేశంలో మాట్లాడుతున్న ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్

త్రిపురారం : అలివికాని వాగ్దానాలతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచంద్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్ నాయక్ మాట్లాడారు. ఈ నెల 27వ తేదిన వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించనున్న రజతోత్సవ కార్యక్రమాలను అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దనావత్ జయరాం నాయక్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, కామర్ల జానయ్య, పావనగుండ్ల వెంకటాచారి, సుశీల్ నాయక్, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, మడుపు వెంకటేశ్వర్లు, నగిరి శ్రీనివాస్, రాయనబోయిన వెంకన్న, సాయిలు, ఎల్లయ్య, మైనార్టీ అధ్యక్షుడు దస్తగిరి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చిత్ర లేఖనంలో విద్యార్థుల ప్రతిభ


మెరిట్ సర్టిఫికెట్, మెడల్స్‌తో విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : పాండిచ్చేరి ఆర్ట్స్ అకాడమి నిర్వహించిన ఐదో రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం పోటీల్లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ మాస్టర్ యినుగుర్తి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల అకాడమి నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు పెయింటింగ్ బొమ్మలను పాండిచ్చేరికి కొరియర్ ద్వారా పంపగా వారు ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులను పంపారు. ఈ చిత్రలేఖనం పోటీలో కె అఖిత వేసిన 'మత సామర్యం' చిత్రానికి బెస్ట్ అవార్డుతో పాటు మెమొంటో, ప్రశంస పత్రం, సీహెచ్ శృతికీర్తన వేసిన ' ఓల్డ్‌మన్' చిత్రం, కె. తేజశ్రీ వేసిన జాతీయ సమైక్యత చిత్రానికి బంగారు పథకం రాగా మరో 20మంది విద్యార్థులకు ప్రశంస పత్రాలు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఐఎన్‌టీయూసీ సదస్సు కరపత్రం ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న జానారెడ్డి, తదితరులు

నాగార్జునసాగర్ : త్రిపురారం మండల కేంద్రంలో ఈ నెల 20న నిర్వహించే నియోజకవర్గ స్థాయి ఐఎన్‌టీయూసీ సదస్సు ప్రచార కరపత్రాన్ని మంగళవారం మాజీ మంత్రి జానారెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న మాట్లాడుతూ ఆ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సదస్సుకు అధిక సంఖ్యలో సంఘం సభ్యులు హాజరు కావాలని కోరారు. అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సలహాదారులు అనుముల శ్రీనివాసరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి, నాయకులు శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ అనాథలను ఆదుకోరూ..

- తల్లిదండ్రులను కోల్పోయి నానమ్మ వద్ద ఉంటున్న చిన్నారులు
- వృద్ధాప్యం కారణంగా కూలీ పనులకు కూడా వెళ్లలేని స్థితిలో నానమ్మ
- దాతల సాయం కోసం ఎదురుచూపులు


నానమ్మతో ముగ్గురు చిన్నారులు

మాడుగులపల్లి: తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు చిన్నారులు నానమ్మ వద్ద ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారు. వృద్ధాప్యం కారణంగా నానమ్మ కూలీ పనులకు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో వారికి పూట గడవడమే కష్టంగా మారింది. దీంతో దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు. వివరాలు.. మాడ్గులపల్లి మండలం పాములపహాడ్ గ్రామానికి దాసరి నాగరాజు, అశ్విని దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. నాగరాజు, అశ్విని దంపతులు కూలీ పనులు చేసకుంటూ కుటుంబాన్ని పోషించేవారు. తొమ్మిదేళ్ల క్రితం అశ్విని టీబీ వ్యాధితో మృతిచెందింది. భార్య చనిపోయినప్పటికీ నాగరాజు కూలీ పనులు చేసుకుంటూ తన ముగ్గురు పిల్లలను చదివస్తూ వచ్చాడు. ఇటీవల నాగరాజు కూడా అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో ముగ్గురు చిన్నారులు అదే గ్రామంలో తమ నానమ్మ వద్ద ఉంటున్నారు. నాగరాజు పెద్ద కుమార్తె ఇటీవల 10వ తరగతి పరీక్షలు రాసింది. రెండో కుమార్తె 8వ తరగతి, కుమారుడు 6వ తరగతి చదువుతున్నారు. వృద్ధాప్యంలో ఉన్న నానమ్మ కూడా కూలీ పనులకు వెళ్లలేని పరిస్థితి ఉండడంతో ఆ ముగ్గురు చిన్నారులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చిన్నారుల దీనస్థితిని చూసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దీంతో గ్రామ మాజీ సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్ రెడ్డి దంపతులు ఆ కుటుంబానికి నిత్యావసరుకులు అందించారు. నాగరాజుతో పాటు పదో తరగతి చదివిన స్నేహితులు రూ.57వేలను సమకూర్చి పిల్లల పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. గ్రామస్తులందరూ కలిసి సుమారు రూ.2లక్షల వరకు వారికి అందజేశారు. చిన్నారులను ఆర్థికంగా ఆదుకునేందుకుగాను ఎవరైనా దాతలు సాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ మండల అడ్‌హాక్ కమిటీ ఎన్నిక

త్రిపురారం : మండల కేంద్రంలో మాజీ ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ ఆదర్యంలో మంగళవారం త్రిపురారం మండల బీఆర్ఎస్ అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ త్రిపురారం మండల అడ్‌హాక్ ఇన్‌చార్జీగా మండలంలోని నీలయిగూడెం గ్రామానికి చెందిన పావనగుండ్ల వెంకటాచారి ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కామర్ల జానయ్య, మడుపు వెంకటేశ్వర్లు, దనావత్ సుశీల్ నాయక్, రాయనబోయిన వెంకన్న, జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, అనుముల శ్రీనివాస్ రెడ్డి, బైరం కృష్ణ, కొట ఎల్లేష్, కొనకంచి సత్యనారాయణ, పానుగోతు బుడ్డా నాయక్, మజ్జిగపు వెంకట్ రెడ్డిలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంగీత పోటీల్లో చిన్నారులకు గోల్డ్ మెడల్



సర్టిఫికెట్, బంగారు పతకం అందుకుంటున్న అహరోన్

మాడుగులపల్లి : సంగీత పోటీల్లో పాములపాడు గ్రామానికి చెందిన అహరోన్‌పాల్, రిస్పాలు ప్రతిభ చాటారు. మండలంలోని పాములపాడు గ్రామానికి చెందిన జవాజి ఆనంద్‌కుమార్‌గౌతమిల కుమారుడు అహరోన్, కూతురు రిస్పాలు ఏంజిల్ 2024 డిసెంబర్ 1న హల్లేల్ మ్యూజిక్ స్కూల్ నిర్వహించిన ఆన్‌లైన్ సంగీత పోటీల్లో సంగీత కళాకారులు కీబోర్డు ప్లే చేసి ఒక గంటలో 1046 వీడియోలు అప్‌లోడ్ చేశారు. ప్రపంచస్థాయిలో జరిగిన మ్యూజిక్ ప్రదర్శనలో అహరోన్, రిస్పాలు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించగా ఈనెల 14న హైదరాబాద్‌లో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో వారికి హల్లేల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షుడు పాస్టర్ అగస్టీన్ దండింగి బంగారు పతకం, సర్టిఫికెట్ అందజేశారు.

వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

నల్లగొండ టౌన్: జీఓ నంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ వీఆర్‌ఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ, వీఆర్‌ఏ జేఏసీ రాష్ట్ర నాయకుడు కె నగేష్ కుమార్ మంగళవారం కలెక్టరేట్‌లో ఏఓ మోతిలాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ నంబర్ 81 అమలు చేయకుండా వీఆర్‌ఏ వారసులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వీఆర్‌ఏలు పే స్కేల్ కోసం పోరాడుతున్నప్పుడు అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉన్న రేవంత్‌రెడ్డి తమ పోరాటానికి మద్దతు తెలిపి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సుధాకర్, వెంకన్న, మట్టయ్య, రామకృష్ణ, సుధాకర్, మట్టయ్య, మహబూబ్ అలీ, అంజి పాల్గొన్నారు.

గాలివానతో రైతులకు అవస్థలు

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు పరిసర గ్రామాల్లో మంగళవారం సాయంత్రం గాలివానతో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసి ముద్దైంది. ఆరబెట్టి ఉన్న 50 లారీల వడ్లు తడిసాయి. సుమారు 20నిమిషాల పాటు కురిసిన వర్షంతో కేంద్రంలో ధాన్యం వరదకు కొట్టుకొనిపోయింది.


నిడమనూరు : ధాన్యం రాశులపై పట్టాలు కప్పుతున్న రైతులు

వర్షంతో రైతుల అవస్థలు

నిడమనూరు : అకాల వర్షంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం సాయంత్రం నిడమనూరు మండలంలోని పలు గ్రామాల్లో ఓ మోస్తారు వర్షం కురుసింది. దీంతో ధాన్యం రాశులపై పట్టాలు టార్పలిన్లు కప్పి ధాన్యాన్ని రక్షించుకొన్నారు. నిడమనూరు మండలంలోని వేంపాడు సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రంలో పెద్ద ధాన్యం రైతులు పోశారు. అకాల వర్షంతో రైతులు ఇబ్బందులు పడ్డారు.

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

వేములపల్లి : పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్ అన్నారు. మంగళవారం మండలంలోని సల్కునూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తండు సైదులుగౌడ్, తిరుమలగిరి అశోక్, నాయిని భాస్కర్, అంజిగౌడ్, వీటీ, రాంబాబు, శ్రీనివాస్, చిర క్రాంతి, ఉపేందర్, గంగాధర్ పాల్గొన్నారు.


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న అర్జున్